# మిణుగురు పురుగులు - కోతులు



అనగనగా ఒక అడవిలో ఒక కోతుల గుంపు ఉండేది. కోతులు అంటే కొంచెం బుద్ధి తక్కువ కదా వాటికి. సరే మెల్లగా శీతాకాలం వచ్చేసింది. శీతాకాలం అంటే మరి చల్లగా ఉంటుంది కదా. అందుకని వేడిగా చలి కాచుకుందాము అని నిప్పుల కోసం చూస్తూ ఉండగా, మెరుస్తూ మిణుగురు పురుగులు కనిపించాయి.

అవే నిప్పులు అనుకుని బోలెడన్ని పట్టుకుని వాటి చుట్టూ చేరి చలి కాచుకోవటం మొదలు పెట్టాయి. కాని ఎంత సేపటికి వేడి రాదే ! ఎలా వస్తుంది, అవి మిణుగురు పురుగులు ఆయె మరి.

సరే ఈ పింత చేష్టలు అన్నీ చూస్తూ ఉన్న ఒక పక్షి, కోతుల దగ్గరికి వెళ్ళి "బాబూ , ఇవి నిప్పు కణికలు కావు - వేడి పుట్టించటానికి, దగ్గరలోనే ఒక గుడిసె ఉంది అక్కడ నిప్పులు ఉన్నాయి వెళ్ళి తెచ్చుకోండి" అని చెప్పింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అలా చెప్పగానే బుద్ధిహీనులయిన కోతులకు కోపం వచ్చి, "నువ్వు ఎవరు మాకు చెప్పేందుకు ? పైగా మాకు ఏవి మిణుగురు పురుగులో, ఏవి నిప్పులో చెప్తావా ?" అని దాని గొంతు పట్టుకుని పిసికి చంపేసాయి.

## చూసారా మరి పిల్లలూ, ఈ కథలో నీతి ఏమిటి ?

## బుద్ధిహీనుడికి , బుద్ధిమంతుడు చెప్పితే వినడు సరికదా వారికే అపాయం కలిగిస్తాడు. అందుకని ఎప్పుడూ బుద్ధిహీనులకి దూరంగా ఉండాలి

**Keywords: telugu lO china pillala rachanalu, telugulO chinna pillala neeti kathalu, neethi kadhalu, telugulO jataka kathalu , telugu short stories, koti minuguru purugulu katha**

**www.maganti.org**
**Vamsi M Maganti**
**contact@maganti.org**



PDF created with pdfFactory trial version www.pdffactory.com